క్లుప్తంగా

4 నుంచి గెల్వలాంబ మాత ఉత్సవాలు

వంగూరు: మండల కేంద్రంలోని గెల్వలాంబ మాత ఉత్సవాలకు సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకటస్వామి అన్నారు. శనివారం ఉత్సవాలను సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రమేష్‌గౌడ్, ఎల్లగౌడ్, రమేష్, సందీప్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎంకు కృతజ్ఞతలు

మన్ననూర్: తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గం సభ్యుడిగా ఆర్యవైశ్య నాయకుడు, మాజీ మంత్రి సుధీర్‌కుమార్‌కు అవకాశం కల్పించడంపై ఆర్యవైశ్య మహాసభ టూరిజం కమిటీ చైర్మన్ జూలూరి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంబు వెంకటరమణ శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్‌లో విద్యార్థుల తరలింపు



కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్ర గ్రామంలో పాఠశాల నుంచి విద్యార్థులను ట్రాక్టర్లలో తరలించారు. దీంతో గ్రామస్తులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించారు. కోటి మొక్కల కార్యక్రమానికి తరలించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

క్యాన్సర్ బాధితులకు అన్నదానం

కల్వకుర్తిరూరల్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా పట్టణ సహకారంతో హైదరాబాద్‌లోని బసవతారకం ఆస్పత్రిలో శనివారం 500 మంది క్యాన్సర్ రోగులకు అన్నదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు రమేష్, తదితరులు ఉన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

తాడూరు: మండలంలోని శిర్సవాడ ప్రాథమిక పాఠశాలను ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి తిరుపతయ్య శనివారం ఆకస్మికంగా పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నింటిని తరగతిగదిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు.

పోర్టబుల్ స్పీకర్ అందజేత



కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్ర ఉన్నత పాఠశాలకు రూ.18వేల విలువ గల పోర్టబుల్ స్పీకర్‌ను శనివారం క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర కార్యదర్శి కల్మిచర్ల రమేష్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, మాజీ అధ్యక్షుడు శోభన్ బాబు, కార్యదర్శి డాక్టర్ శ్రీను, ఉపాధ్యక్షుడు అశోక్, దాతలు రాజ్యలత తదితరులు పాల్గొన్నారు.

రేపు స్పాట్ అడ్మిషన్లు

కల్వకుర్తి టౌన్: పట్టణంతో పాటు జేపీనగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఈనెల 28వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్ దానం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీ విభాగంలో ఎనిమిది సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

వర్షాలు కురవాలని గ్రామస్తులు పూజలు

చారకొండ: రెండు నెలలుగా వర్షాలు కురవక పంటలు ఎండిపోవడంతో మండలంలోని జూపల్లిలో ఆలయాల్లో శనివారం రైతులు ప్రత్యేక పూజలు చేశారు. బొడ్రాయి, శివుడికి గంగాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లీశ్వరి బాల్‌రాజు, గ్రామస్తులు భిక్షపతి, కొండల్, శ్రీను, రామస్వామి, తిరుపతయ్య, వెంకటయ్య,గెల్వయ్య, సంజీవ్, మల్లేష్, అంజనేయులు తదితరులు ఉన్నారు.

కంపచెట్ల తొలగింపు

పెంట్లవెల్లి: మండలంలోని మాధవస్వామి నగర్ గ్రామంలో ప్రధాన రహదారి, రైతుల పొలాలకు వెళ్లే దారిలో రోడ్లకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంపచెట్లను సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్‌లు శనివారం తొలగింపజేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరం గ్రామానికి చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా మండల నాయకుడు రొడ్డ నాగేష్, పలువురు నాయకులు శనివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో చేరారు.



తాడూరులో..



కల్వకోల్‌లో..



కోడేరు మండలం ముత్తిరెడ్డిపల్లిలో

చెట్లతోనే మానవ మనుగడ

స్వతంత్ర భారత వజ్రోత్సవం ముగింపులో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శనివారం చేపట్టింది. ఇందులో భాగంగా ఊరూరా మొక్కలు నాటారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కల నాటేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. కొల్లాపూర్‌లోని అంకిరావుపల్లిలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. చెట్ల ప్రాధాన్యాన్ని వివరించారు. పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండా పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.

సాక్షి, నెట్‌వర్క్



కొల్లాపూర్‌లో అంకిరావుపల్లి ప్రధాన రహదారి పక్కన మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



చారకొండ మండలం జూపల్లిలో



లింగాలలో



కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో



కల్వకుర్తి మండలం తాండ్రలో..



వెల్దండలో



బిజినేపల్లి నందివడ్డెమాన్‌లో..

మొక్కల సంరక్షణలో అటవీశాఖ భాగస్వామ్యం

● మంత్రి కొప్పుల ఈశ్వర్

మన్ననూర్: మొక్కల సంరక్షణలో అటవీశాఖ భాగస్వామ్యం తప్పనిసరి అని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం అమ్రాబాద్ మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ముందుగా మన్ననూర్‌లోని అటవీశాఖ అతిథి గృహంలో అధికారులతో సమావేశమయ్యారు. కోటి మొక్కలను నాటే కార్యక్రమంలో భాగంగా మొదట అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కలెక్టర్ ఉదయ్‌కుమార్, డీఎఫ్‌ఓ రోహిత్ గోపిడిలతో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మంత్రిని ఎమ్మెల్యే గువ్వల శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అంతకు ముందు విశ్రాంతి గృహం ఆవరణలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఉపాధ్యాయుల వినతి..

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో శ్రీనివాసులు, గీత, ఈశ్వరమ్మ, నాగమణి, సుజాత, అపర్ణ, అనిత తదితరులున్నారు.



మంత్రికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కలెక్టర్ ఉదయ్‌కుమార్

మంత్రికి సన్మానం..

దోమలపెంట: ఈగలపెంటలోని కృష్ణవేణి అతిథి గృహంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను జెన్‌కో ఉద్యోగులు(1535) సంఘం నాయకులు లవ్‌కుమార్, క్యామరమేష్, ఎ.కృష్ణారెడ్డి, సమీర్ మెమెంటో సత్కరించారు. శ్రీశైలంలో స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం మంత్రి తిరుగుప్రయాణంలో ఈగలపెంటలోని జెన్‌కో అతిథి గృహంలో భూగర్భ కేంద్రం అధికారులు ఏర్పాటు చేసిన అల్పాహారానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో సీఈ సూర్యనారాయణ, ఎస్‌ఈ(ఓఅండ్‌ఎం) ఆదినారాయణ, ఎస్‌ఈ సివిల్ రవీంద్రకుమార్, ఈఈ రమేష్ తదితరలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

బిజినేపల్లి: ఓటమి భయంతోనే ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మార్నింగ్ వాక్ చేపట్టినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొండా మణెమ్మ విమర్శించారు. శనివారం గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా తిమ్మాజీపేట మండలంలోని చేగుంటలో పర్యటించి బీజేపీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పోల్దాస్ రాము, మల్లికాడి లక్ష్మణ్, రాజప్పయాదవ్, శ్రీశైలం, రవికుమార్, మల్లేష్, చాపలస్వామి, ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నీటి సామర్థ్యం తగ్గించాలి

కోడేరు: జొన్నలబొగుడ రిజర్వాయర్ నుంచిగుడిపల్లి, కోడేరు, పాన్‌గల్ ప్రధాన కాలువలకు శనివారం సాగునీరు వదిలారు. కాలువల సామర్థ్యానికి మించి సాగునీరు ప్రవహిస్తోందిం. కోడేరు నుంచి పాన్‌గల్ మండలానికి వెళ్లే ప్రధాన కాలువకు సాగునీరు ఎక్కువగా వదలడంతో నల్లగుట్ట వద్ద బ్రిడ్జిని ఆనుకొని నీరు వెళ్లడంతో బ్రిడ్జికింద పెచ్చులూడి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని రైతులు వాపోయారు. అధికారులు స్పందించి కాలువల సామర్థాలనుగుణంగా నీటిని వదలాలని కోరారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



నాగర్‌కర్నూల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశావర్కర్లు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆశావర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, ఆశావర్కర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మన్ననూర్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అమ్రాబాద్ తాహసీల్దార్ శ్రీకాంత్‌కు ఆశావర్కర్లతో కలిసి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎండీ సయ్యద్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు బాలకిష్టమ్మ, సరస్వతి కళావతి, చంద్రకళ, పద్మ, అనిత, సాయిలమ్మ, శ్యామల, బాలమణి పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని తహసీల్దార్ శైలేంద్ర కుమార్‌కు ఆశా కార్యకర్తలు పార్వతమ్మ, బొజ్జమ్మ, రజిత వినతిపత్రం అందజేశారు.

బల్మూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు నిర్వహించిన ధర్నాకు కార్మిక సంఘం నాయకుడు శంకర్‌నాయక్ ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.

వెల్దండ: కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనుకు ఆశావర్కర్లు విన్నవించారు.

కొల్లాపూర్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మద్దతు తెలిపారు.

తెలకపల్లి: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాకార్యకర్తలు చేపట్టిన ధర్నాకు సీఐటీయూ జిల్లా నాయకురాలు చంద్రకళ మద్దతు తెలిపారు.

చారకొండ: ఆశావర్కర్లతో కలిసి సీఐటీయూ మండల కార్యదర్శి బాలస్వామి తహసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందించారు.

కల్వకుర్తిరూరల్: సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు తహసీల్దార్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం విఫలం

వంగూరు: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఇళ్లు నిర్మించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్‌లో ఆయన పర్యటించారు. గ్రామంలోని దళితుల ఇళ్లు శిథిలావస్థకు చేరుకోవడంతో వర్షం నీరు ఇంట్లోకి రాకుండా కవర్లు కట్టుకొని జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్‌రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

రోడ్డు పనులు ప్రారంభం

పెద్దకొత్తపల్లి: మండలంలోని యాపట్ల నుంచి చంద్రబండ క్రాస్ రోడ్డు వరకు పార్మేషన్ రోడ్డు పనులను ఉప సర్పంచ్ అజయ్‌కుమార్ ప్రారంభించారు. రోడ్డు నిర్మాణం పూర్తైతే రైతులకు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. కార్యక్రమంలో జూపల్లి ప్రసాద్‌రావు, జహంగీర్, వెంకటేష్‌గౌడ్, శంకర్, రమేష్‌వెంకటస్వామి, పరమేష్, సురేష్ పాల్గొన్నారు.

జేసీబీ సీజ్

మన్ననూర్: అచ్చంపేట–మన్ననూర్ ప్రధాన రహదారిలో ఉన్న శివాలయం ఎదుట అటవీ సరిహద్దు ప్రాంతంలో అక్రమంగా పనులు చేపడుతున్న జేసీబీని డీఎఫ్‌ఓ ఆదేశాల అటవీ అధికారులు సీజ్ చేశారు. శనివారం మంత్రి పర్యటనలో భాగంగా డీఎఫ్‌ఓ రోహిత్ గోపిడి అచ్చంపేటకు వెళ్తున్న క్రమంలో ఆలయం ఎదుట చెట్లు, రాళ్లు తొలగిస్తూ జేసీబీ కనిపించింది. దీంతో సిబ్బందికి ఆయన సమాచారం ఇచ్చాడు. అటవీశాఖ ఫ్లెయింగ్ స్క్వాడ్ అధికారి ఎఫ్‌ఆర్‌ఓ ధర్మ నాయక్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని జేసీబీని స్వాధీనం చేసుకొని మన్ననూర్ చెక్‌పోస్టు తరలించారు.

వాల్ పోస్టర్లు విడుదల

లింగాల: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట అచ్చంపేటలో సెప్టెంబర్ 10న నిర్వహించే నల్లమల నగారా బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను శనివారం బీఎస్పీ నాయకులు విడుదల చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే సభకు బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నాగార్జున, అసెంబ్లీ అధ్యక్షుడు మల్లయ్య, పానుగంటి ఈశ్వర్, మన్నెం రాము, జయరాములు, లింగస్వామి, బాలు, శేఖర్, మహేష్, గోవర్ధన్, భగవంతు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన శేఖర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. 1993–1994 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి భార్య పద్మకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో లింగంగౌడ్, రాజేంద్రచారి, ఆంజనేయలుగౌడ్, తిరుపతయ్యగౌడ్, శ్రీనివాసులు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

ప్రతిభ బహుమతులు అందజేత

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం మిత్ర–85 సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ కనబరచిన 85 ప్రతిభ అవార్డుల పురస్కారం బహుమతులను అందజేశారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఒకేషనల్‌లో విభాగాలలో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు మొత్తం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి కోరారు. మిత్ర సంఘం సభ్యులు సుగుణ, నిర్మల, శ్రీరామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు వేణు, సదానందంగౌడ్, శ్రీనివాస్, మల్లేష్, అలీ, జూబేర్, రాజేష్, భీమేష్, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

కల్వకుర్తి టౌన్: వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలని కల్వకుర్తి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ ఎడ్యుకేషన్, వేగ పరిమితులపై అవగాహన కల్పించారు. వాహన దారుడు హెల్మెంట్ ధరించి, లైసెన్స్ ఉండాలన్నారు. వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

చెంచుల ఇళ్ల నిర్మాణాలకు చేయూత



లింగాలలో చెంచుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

● కలెక్టర్ ఉదయ్‌కుమార్

లింగాల: చెంచుల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం చేయూతనిస్తుందని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఇళ్ల నిర్మాణాలపై ఆర్డీటీ ఆధ్వర్యంలో చెంచులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మన్ననూర్ ఐటీడీఏ పరిధిలోని పలు మండలాల చెంచులకు ప్రభుత్వం 865 ఇళ్లను మంజూరు చేసిందని, ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ.2.70 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటికే ఆదిలాబాద్ ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే నాణ్యమైన ఇళ్లు నిర్మించుకున్నారని గుర్తు చేశారు. ఆర్థిక స్తోమత ఉన్న వారు ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పాటు స్వంత డబ్బును జమ చేసి నిర్మించుకోవచ్చని సూచించారు. ప్రాజెక్టర్ ద్వారా మాడల్ ఇళ్లను చూపిస్తూ అవగాహన కల్పించారు. లింగాల, బల్మూర్, పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, అచ్చంపేట, అమ్రాబాద్, మన్ననూర్ ప్రాంతాలకు చెందిన చెంచులు హాజరయ్యారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్‌కుమార్, ఆర్డీటీ డైరెక్టర్ పుష్పలత, తహసీల్దార్ జమీల్, ఆర్డీటీ ఏరియా టీం లీడర్ రాధ, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం..

అచ్చంపేట: పట్టణంలోని బాలసదన్‌లో మౌలిక వసతులు కల్పిస్తామని నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాలసదన్‌ను ఆయన సందర్శించారు. బాలికలతో మాట్లాడి, అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై సమీక్ష

చారకొండ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ జయసుధ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు గృహలక్ష్మి, దళితబంధుతో పాటు మొక్కల నాటు కార్యక్రమంపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి జగదీశ్వర్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ జయసుధ

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి

మన్ననూర్: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో కోశాధికారిగా అత్యధిక ఓట్లతో ఘన విజయం సాధించిన సేల్స్‌మెన్ పూరి సాయిబాబును ఆ సంస్థ డివిజనల్ మేనేజర్ (డీఎం) ప్రతాప్‌రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో డీఎం మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో ఉన్న మన్ననూర్ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్న సేల్స్‌మెన్ రాష్ట్ర స్థాయి యూనియన్‌కు కోశాధికారిగా ఎన్నిక కావడం సంతోషకరం అన్నారు. బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్, అకౌంటెంట్ జయరాజ్, శ్రీనివాసులు, రమణ, రాములు, దూద్య, సంగయ్య, సంధ్య, భద్రు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ పోలింగ్



ఉప్పునుంతల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల మాక్ పోలింగ్ ఆకట్టుకుంది. ప్రత్యక్ష ఎన్నికల తలపించేలా విద్యార్థులు శాసన సభ ఎన్నికల మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థులుగా విద్యార్థులు సమీరా, అరుణ, ప్రదీప్, రవితేజ, యోగేందర్‌లు పోటీలో ఉండగా విద్యార్థులు ఓటింగ్ నిర్వహించారు. ప్రదీప్‌కు 77 ఓట్లు రాగా తమ ప్రత్యర్థి అభ్యర్థులపై 7 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ప్రమాణ స్వీకారం వరకు నిర్వహించే ప్రక్రియపై మాక్ పోలింగ్ నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన కల్పించామని హెచ్‌ఎం హన్మంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల నిర్వాహకులుగా ఉపాధ్యాయులు అనురాధ, అనసూయ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కల్వకుర్తి: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న పోచమ్మ దేవాలయం ఎదుట శనివారం బోనాల ఉత్సవ పనులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, షానావాజ్, ఉత్సవ సమితి సభ్యులు జగదీష్, కిష్టయ్య, అశోక్ చారీ తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

వెల్దండ: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో శనివారం సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యక్షుడు సీఆర్‌పీ పెంటయ్య, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, అన్వరీబేగం, మహిళ అధ్యక్షురాలు బేబి, కోశాధికారి బాలయ్యగౌడ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, లలిత, ప్రసన్న, అంజ్య, ఆంజనేయులు, అమరావతి తదితరులు ఉన్నారు.

సీఐటీయూలో స్కూల్ స్వీపర్ల చేరిక

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, టీ ఎఫ్‌టీయూలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లు శనివారం సీఐటీయూ సంఘంలో చేరారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్కూల్ స్వీపర్ల సమస్యలపై పోరాడుతామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, స్కూల్ స్వీపర్ల సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్, అర్జున్, వెంకటయ్య, కృష్ణయ్య, బాలయ్య తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న రెండో ఏఎన్‌ఎంల సమ్మె

నాగర్‌కర్నూల్‌రూరల్: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో రెండో ఏఎన్‌ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 12వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు ఫసియోద్దీన్ మాట్లాడుతూ హెల్త్ అసిస్టెంట్ల నియామకం కోసం నూతన నోటిఫికేషన్ జారీ చేయడం తగదన్నారు. కృష్ణవేణి, హైమావతి, మంజుల, లక్ష్మి పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

కొల్లాపూర్: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గంలోని 292 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి బీసీ బంధు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ హనుమానాయక్, ఎంపీడీఓ చెన్నమ్మ, ఎంపీపీలు కొండా వెంకటరాధ, కమలేశ్వర్‌రావు, జడ్పీటీసీలు చిట్టెమ్మ, గౌరమ్మ, మార్కెట్ చైర్మన్ కిషన్‌నాయక్, వైస్ చైర్మన్ సోమ్‌నాథ్ నాయక్, మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు మ. దీన్, సింగిల్‌విండో చైర్మన్లు పెబ్బేటి కృష్ణయ్య, రాజగౌడ్, శ్రీనివాసులు, నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంచందర్ యాదవ్, జాఫర్, రుక్మద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత..

ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన బత్తుల నరసింహాకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఎల్‌ఓసీని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.